తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ సోమవారం 11-03-2024 పేజీల్-12

# ఆస్ట్రేలియాలో హైదరాబాద్ మహిళ దారుణ హత్య..



ఆస్ట్రేలియాలో తెలుగు వైద్యురాలి మృతి ఘటన మరువక ముందే మరో తీవ్ర విషాదం నెలకొంది. తాజాగా మరో మహిళ దారుణ హత్యకు గురైంది. ఆస్ట్రేలియాలోని బక్లీలో తెలంగాణకు చెందిన చైతన్య మాధగాని అలియాస్ శ్వేత దారుణ హత్యకు గురైంది. ఆమె మృతదేహం రోడ్డు పక్కనే ఉన్న ఓ చెత్త డబ్బాలో పోలీసులు గుర్తించారు. ఆస్ట్రేలియా మిర్కావే పాయింట్ కుక్‌లో భర్త అశోక్ రాజ్ వరికుప్పలతో కలిసి శ్వేత నివసిస్తున్నారు.



# కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ కమిటీ విచారణ

## ఇంజినీర్ల నుంచి సమాచారం సేకరణ

కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ.. ఎన్డీఎస్ఏ టీమ్ విచారణ చేపట్టింది. ప్రాజెక్టు ఇంజినీర్ల నుంచి సమాచారం రాబట్టే ప్రయత్నం చేసింది. వారిపై ప్రశ్నల వర్షం కురిపించింది. ప్రాజెక్టు పునాది పనులపై ఎన్డీఎస్ఏ సభ్యులు ఆరా తీశారు. అప్పుడు పరిశీలించాలని అంశాలను చెప్పాలని కోరారు. పునాది పనుల్లో పరిశీలించిన అంశాలను రికార్డుల్లో నమోదు చేశారా అని ప్రశ్నించారు. బ్యారేజీల్లో బ్లాకుల వారీగా జరిగిన పనుల వివరాలు ఇవ్వాలని కోరారు. అసిస్టెంట్ ఇంజినీర్ నుంచి చీఫ్ ఇంజినీర్ వరకు అందర్నీ లోతుగా ఎన్డీఎస్ఏ టీమ్ సభ్యులు ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సమస్యలను తెలుసుకోవడానికి కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని కమిటీ హైదరాబాద్ వచ్చింది. జలసౌధలో ఇంజనీర్లు, కాంట్రాక్టర్ల నుంచి సమాచారం సేకరించింది. అంతుకుముందు సమస్యలున్న మూడు బ్యారేజీలను కమిటీ పరిశీలించింది. ఎన్డీఎస్ఏ సమావేశానికి నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి

మిగతా 2లో..

# రాజకీయాలు పక్కన పెట్టండి

### రైతు ప్రయోజనాలపై దృష్టి సారించాలి

### నీళ్లు లేక కొత్త బోర్లు వేసుకొని రైతులపైన ఆర్థిక భారం

### అన్నదాతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీష్ రావు లేఖ

రాజకీయాలు కాకుండా రైతు ప్రయోజనాలపై దృష్టి సారించాలన్నారు మాజీమంత్రి హరీష్ రావు. నీళు లేక కొత్త బోర్లు వేసుకొని రైతులపైన ఆర్థిక భారం పడుతుందని, ఆరుగాలం శ్రమించి వరి పంట సాగుచేస్తున్న అన్నదాతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. రంగనాయక సాగర్‌లోకి వెంటనే 1 టీఎంసి నీటిని ఎత్తిపోయాలని, ఆందోళనలో ఉన్న రైతుల సమస్యను పరిష్కారించకుంటే పోరాటానికి సిద్ధం అన్నారు. రైతులపక్షాన అండగా నిలుస్తాం అన్నారు. సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా ఒక లేఖ ద్వారా కొన్ని ముఖ్యమైన అంశాలు తమ దృష్టికి తీసుకువస్తున్నానన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిగతా 2లో..



### నేటి నుండి నుంచి 21 వరకు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

ఈనెల 11 నుండి 21 వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 11న( స్వస్తి వచనంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. యాదగిరిగుట్టలో

మిగతా 2లో..

# ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విస్తృత కమిటీ డిమాండ్

న్యాయపరమైన చిక్కులను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. రెండవ రోజు హైదరాబాద్ లోని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కే .జంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి లు ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టు ఆటంకాలను తొలగించి

మిగతా 2లో..

# గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు

## పార్టీలో చేరుతున్న ముగ్గురికి టికెట్స్!

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు చేస్తోంది. ఈ క్రమంలో బీజేపీ చేరుతున్న నేతలకు టికెట్ ఇచ్చే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ముగ్గురు సీనియర్ నేతలు బీజేపీలో చేరుతున్నట్టు సమాచారం. అయితే, రేపు(సోమవారం) బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. ఈ క్రమంలో రెండో జాబితాలను అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా ఎనిమిది మంది అభ్యర్థుల ఎంపికపై రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అధిష్టానాకికి జాబితాను పంపించారు. ఇక, నిన్న(శనివారం)రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కిషన్‌రెడ్డి భేటీ కూడా అయ్యారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో చర్చలు జరిపారు. కాగా, తెలంగాణలో పార్టీలో చేరికపై బీజేపీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో సీతారాంరాయక్, నగేష్, జలగం వెంకట్రావ్‌ను బీజేపీలో చేరుతున్నట్టు తెలుస్తోంది. వీరు ముగ్గురు ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నట్టు సమాచారం. ఇక, వీరు బీజేపీలో చేరిన అనంతరం, పలు పార్లమెంట్ స్థానాల్లో వీరికే సీట్లు ఇస్తున్నట్టు పలువురు పార్టీ నేతలు లీకులు ఇస్తున్నారు.



# ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

మొదటిపేజీ తరువాయి..

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ జోన్ 2 జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ప్రమోషన్స్ నిలిచిపోయాయి. కోర్ట్ కేసు కారణంగా రంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు స్కూల్ అసిస్టెంట్స్ బదిలీలను ఆపడం కోసం సీనియారిటీ జాబితాపై కేసు వేశారు. ఇటీవల ఎమ్మెల్సీ నర్సిరెడ్డి జోక్యం చేసుకొని సీఎం, సిఎం సలహాదారు, అడ్వకేట్ జనరల్ తో చర్చించిన ఫలితంగా కేసులో కొంత పురోగతి వచ్చింది. ఒకటి రెండు రోజుల్లో డైరెక్షన్ వచ్చిన వెంటనే ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు స్వల్పంగా పెంచడం అభినందనీయమని అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని(సిపిఎస్)రద్దు చేస్తాను ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు సామాజిక భద్రతను కల్పించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న 4 విడతల డి.ఎ.ను వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు.ఈ నెల మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జి.ఓ. 317 అమలు కారణంగా ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన పరిష్కార మార్గాలను సిఫారసు చేయటానికి ఇటీవలే వైద్య ఆరోగ్య శాఖామంత్రి శ్రీ దామోదర రాజనర్సింహా చైర్మన్ గా మంత్రులు డి. శ్రీధర్ బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. క్యాడర్ సీనియారిటీ కారణంగా స్థానికత కోల్పోయిన వారికి జి.ఓ. 317 కారణంగా వేరు చేయబడి బ్లాక్ చేయబడిన 13 జిల్లాల్లో బదిలీల కోసం ఎదురుచూస్తున్న స్పౌజ్లకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాము.పండిట్,పి ఇ టి ల అప్గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి పండిట్, పి ఇ టి లకు ప్రమోషన్లు ఇవ్వాలని అన్నారు. ఉన్నత పాఠశాలలో జూనియర్,రికార్డ్ అసిస్టెంట్స్ ని నియమించాలని,పాఠశాలల శుభ్రతకై పారిశుధ్య కార్మికులను నియమించాలని.%ఖ+దీఎ% ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింప చేసి ఉద్యోగులతో సమానంగా అన్ని సెలవులు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకొవాలని అన్నారు .ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు , మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉన్నారు. సమావేశంలో విద్యా రంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, చావ దుర్గా భవాని , కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకులు పి మాణిక్రెడ్డి, కుటుంబ సంక్షేమ నిధి , రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కే. సోమశేఖర్, ఎం వెంకటి, వి.శాంతికుమారి, ఈ గాలయ్య, ఎస్ మల్లారెడ్డి, డి సత్యానంద్, జి నాగమణి, కె రవికుమార్, ఎస్ రవిప్రసాద్గౌడ్, ఎ సింహాచలం, వై జ్ఞానమంజరి,ఆడిట్ కమిటీ కన్వీనర్ మహబూబ్అలీ , వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పుతున్న నిత్యావసర ధరలు

## దిగుమతులతో రైతులకు దక్కని గిట్టుబాటు

న్యూఢిల్లీ,మార్చి8 : దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అయితే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పరుగులు పెడుతున్నాయి. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు తదితర జిల్లాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పసుపు ధరలు గిట్టుబాటు కావడం లేదని నిజామాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, దేశానికి అసవరమైన ఉత్పత్తులును పెంచే ప్రయత్నాలు చేయడం లేదు. దేశంలో వరి విపరీతంగా సాగవుతున్నా బియ్యం ధరలు తగ్గడం లేదు. గిట్టుబాటు ధరలు లేవని రైతులు అంటుంటే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోపం ఎక్కడో పాలకులు గుర్తించడం లేదు. ప్రజలకు నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే ఏర్పాట్లు చేయడం లేదు. మన వ్యవసాయ భూమలును మన ప్రజలకు అవసరమైన పంటలు పండించేలా మార్చడం లేదు. దేశానికి సమగ్ర వ్యవసాయ విధానం లేకపోవడం వల్లనే ఇలాంటి దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ ధరలను పెంచి వంటింట్లో అమ్మకు సెగ పెట్టారు. నిత్యావ సర ధరలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, యూరియా అందడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. మన నేలలు నూనెగింజలకు అనుకూలంగా ఉన్నా నువ్వులు, వేరుశనగ, కుసుమ, పొద్దు తిరుగుడు పంటలను ప్రోత్సహించడం లేదు. వీటిని ప్రోత్సహించి రైతులకు చేదోడు వాదోడు గా ఉండాల్సిన ప్రభుత్వాలకు ప్రణాళిక లేకుండా పోయింది. అదే పనిగా దిగుమతుల మీద ఆధారపడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. కృత్రిమ కొరత సృష్టించి అందినకాడికి దండుకుం టున్నారు వ్యాపారులు. నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాలను సీరియస్గా తీసుకోవాలి. ప్రజలను దోచుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.



### నేటి నుండి నుంచి 21 వరకు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

ఈ నెల 17న శ్రీ స్వామి వారి ఎదుర్కోలు.. 18న శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం.. 19న శ్రీ స్వామి వారి దివ్య విమాన రథోత్సవాలను నిర్వహించనున్నారు. రూ. కోటి 60 లక్షల బడ్జెట్తో శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనుబంధ పాతగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19న ప్రారంభమై 25 వరకు కొనసాగనున్నాయి.



# రాజకీయాలు పక్కన పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

రైతుల పక్షాననిలబడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో సాగుచేస్తున్న యాసంగి పంటలు చేతికి రావాలంటే వెంటనే సాగు నీరందించాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన నాలుగేళ్లలో ముందస్తు ప్రణాళిక ప్రకారం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సరిపడా సాగునీటిని అందుబాటులో ఉంచడం జరిగిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అలసత్వం వహిస్తున్నట్లుగా అర్థమవుతుందన్నారు. ఓ పక్క సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. కళ్ళముందే ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. కొత్త బోర్లు వేయిస్తూ అప్పుల పాలవుతున్నారని.. వ్యవసాయ బావులకు సంబంధించి పూడికతీత పనుల్లో రైతులు నిమగ్నమయ్యారని తెలిపారు. ఈ దుస్థితిని అధిగమించాలంటే వెంటనే రంగనాయక సాగర్ రిజర్వాయర్లోకి 1 టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుండి కూడా తక్షణమే నీటిని విడుదల చేయాలన్నారు. రైతులకు తగిన పరిష్కారం చూపించకుంటే త్వరలోనే రైతుల పక్షాన పోరాటాలకు సైతం సిద్ధమవుతామని స్పష్టం చేసారు.



# భారత జాగృతి కమిటీల రద్దు

## ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం

రాష్ట్రంలో గతేడాది ఆగస్టులో భారత జాగృతి సంస్థ కార్యకలాపాల కోసం వివిధ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేశారు. అయితే, భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత జాగృతి సంస్థకు చెందిన అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్టు ఇవాళ(ఆదివారం) ప్రకటించారు. విదేశీ, జాతీయ, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి కమిటీలన్నీ రద్దు చేస్తున్నట్టు కవిత కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. కమిటీల రద్దు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో తెలిపారు. అయితే, ఈ కమిటీలను ఎందుకు రద్దు చేస్తున్నారన్నది ఆ ప్రకటనలో తెలియజేయలేదు.

# మద్దూర్ సాయిబాబా కాలనీలో మురికి నీరు

– పట్టించుకోని అధికారులు

– ఆయా అధికారులు స్పందించి మురికి నీటి సమస్య తీర్చాలని కాలనీవాసుల ఆవేదన





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి10:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో ని సాయిబాబా మరియు వివిధ కాలనీలో మురికినీరు నుంచి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు తలెత్తుతున్నాయని ఆయా కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు డ్రైనేజీని అసంపూర్తిగా నిర్మించడం వలన ఈ మురికి నీరు ఆగి తీవ్ర అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారు. సాయిబాబాకాలనీ వాసి చెన్నప్ప మాట్లాడుతూ మురికి నీటితో దుర్వాసన,దోమలతో చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలు ఇలాగే కొనసాగితే మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. జిల్లా అధికారులు, స్పందించి ఇక్కడ ఉన్న మురికినీటి లేకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# వనదుర్గమ్మా సల్లంగా చూడమ్మా

– వైభవంగా రథోత్సవం









**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 10,** దుర్గమ్మ మమ్మల్ని పల్లంగా చూడమ్మ. అంటు భక్తులు వన దుర్గా మాతను వేడుకున్నారు. ఏడుపాయల జాతరలో మూడవ రోజైన ఆదివారం కూడా భక్తులు దర్శనం కోసం ఉదయం నుండి అధిక సంఖ్యలో తరలి రావడంతో భక్త జనంతో దారులన్ని నిండుకున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాదవానంద సరస్వతి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వామి వారిని స్వాగతం పలికారు. ఉదయం 10 గంటల నుండి భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. జాతరలో తొలి రెండు రోజులు రద్దీ చాలా ఎక్కువగా ఉంటుందని భావించిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాల వారు మూడవ రోజు ఏడుపాయలకు వచ్చారు. నది పాయలలో చెక్ డ్యాంలో జల్లు స్నానపు ఘట్టాల వద్ద స్నానాలు చేసి అమ్మను దర్శించుకున్నారు. పలువురు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నాడు. శివరాత్రికి ముందే దూర ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా ఏడుపాయలకు వచ్చిన వారు ఆదివారం తిరుగు పయనమయ్యాడు.

### అలరించిన కార్యక్రమాలు

సమాచార శాఖ, పౌర సంబందాల శాఖ ఆధ్వర్యంలో ఏడుపాయల జాతరలో శనివారం రాత్రి నుండి అదివారం తెల్లవారు జామున వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. కళాకారుల డప్పుచప్పుళ్ళు గజ్జెల సవ్వడులు, గేయాలతో ఏడుపాయల కొండలు మారుమ్రోగాయి. జోగిని శ్యామల తలపై బోనం పెట్టుకుని చేసిన నృత్యం భక్తులందరినీ ఆకట్టుకుంది. ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో చెప్పిన ఒగ్గు కథ. జానపద నృత్యాలు, బిత్తిరి సత్తి అలరించిన సన్నివేశాలు పాటలు
ఆలోచింపచేశాయి. దేవస్థానం చైర్మన్ సాతెల్లి భాలాగౌడ్ కళాకారులకు జ్ఞాపికలు పంపిణి చేశారు. జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్పీ బాలస్వామి, డీపీవో యాదయ్య, ఆర్డీఓ రమాదేవి, ఇతర జిల్లా అధికారులు తిలకించారు,సమాచార శాఖ పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి రాజు అధికారులు సూపరిండెంట్ బాబురావ్,సత్యనారాయణ,ప్రసాద్ సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

### వైభవంగా రథోత్సవం

జాతర చివరి ఘట్టమైన రథోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగాసాగింది. ఆర్డీఓ రమాదేవి,డిఎస్పీ రాజేష్,. చైర్మన్ సాతెల్లి భాలాగౌడ్ , ఈఓ మోహన్ రెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం నుండి దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని భక్తులు ఊరేగింపుగా రథం వద్దకు తీసుకెళ్ళి ప్రతిష్ఠించారు. రథం ముందు నాగ్సాన్పల్లికి చెందిన 18 కులాల పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం దుర్గామా తకు జై అంటు వేలాది మంది భక్తులు రథాన్ని ముందుకు లాగారు. తహశీల్దార్ మరియు డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా నవీన్ కుమార్



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)** బిజెపి మండల అధ్యక్షునిగా టేక్మాల్ కు చెందిన డాకప్ప గారి నవీన్ కుమార్ ను నియమిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రకటించారు. మెదక్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో నవీన్ కుమార్ కు నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీ కోసం తన వంతుగా శాయశక్తుల పని చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు అప్పగించడం తనకు మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. పార్టీ అధ్యక్షునిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నాయి కోటి శామయ్య , రెడ్యానాయక్ ,పుండరీకం , దుర్గాప్రసాద్ ,సిద్ది రాములు ,వై. రాజు ,సుదర్శన్ రెడ్డి ,సురేందర్ ,నాగరాజు , సత్యనారాయణరెడ్డి ,వడ్ల పవన్ ,వడ్డే రాములు ,బాలరాజ్ గౌడ్ ,శివ గౌడ్ ,సేనాపతి మరియు అంబయ్య తదితరులు ఉన్నారు.

# బీబీపేట్ బ్లాక్ లెవెల్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

– మహంకాళి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించునున్నారు



**కల్హేర్ మార్చ్ 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామంలో మహంకాళి యువజన సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్ లో మార్డి జట్టుపై కృష్ణాపూర్ జట్టు విజయం సాధించింది. కృష్ణాపూర్ జట్టు ను మహంకాళి యువజన సంఘం అధ్యక్షులు కంట్రపల్లీ చంద్రశేఖర్ వాలీబాల్, నెట్, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ ఎన్నం అనిల్ రెడ్డి, సభ్యులు విఠల్, రవి, గోపాల్, మచెందర్, అనిల్, నవీన్, పండరి, రాఘవ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గోసాయిపల్లిలో శివరాత్రి జాతర ఉత్సవల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**సిర్గాపూర్ మార్చ్ 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలు నిర్వహిస్తున్న జాతర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొని శివయ్య ఆశీర్వాదం తీసుకొని రథని లాగరు. వారితో పాటు జడ్పిటిసి రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సంజీవరావు పాటిల్, రామ్ సింగ్, సర్పంచ్ సాయ గౌడ్, గ్రామ పెద్దలు ధనరాజ్ గిరి, వివేక్ గిరి, నాయకులు రాములు, సాయ గౌడ్, చాకలి శ్రీను, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు ఉన్నారు.

# ఎంపీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు

– పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పూస సత్యనారాయణ

**ప్రజాజ్యోతి మెదక్ ప్రతినిధి :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పూస సత్యనారాయణ తెలిపారు. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పూస సత్యనారాయణ (గంగపుత్ర) ను మెదక్ పార్లమెంట్ ఇన్చార్జిగా రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా పూస సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఫెడరేషన్లకు పాలకమండలి వేయాలని, బడ్జెట్ కేటాయించాలన్నారు. ఫెడరేషన్ లో ఉన్న కులాలు మేర, గంగపుత్ర, బొందిలి, దూదేకుల, ఆరెకటిక తదితర కులాలకు ఫెడరేషన్, పాలకమండలి ఏర్పాటు చేయాలని, బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ ఆదేశాల మేరకు ఫెడరేషన్ కులాల డిమాండ్లకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. మెదక్ పార్లమెంట్ ఇన్చార్జిగా తనను ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# వైభవంగా రథోత్సవం

– రామారం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ

– తరలివచ్చిన భక్తజనం



**రాయపోల్ మార్చి 10 (ప్రజా జ్యోతి).** రాయపోల్ మండల పరిధిలోని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివపార్వతుల కళ్యాణం వేద పండితులతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున రామారం గ్రామంలోని వాడవాడలో రథ ఊరేగింపు డీజే సప్పుట్లతో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రథ ఊరేగింపులో పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మహాదేవుడైనటువంటి శివ పర్వతల కళ్యాణం అనంతరం రత ఊరేగింపు నిర్వహించేవారు. ఈ సంవత్సరం సాయంత్రం కాకుండా మరుసటి రోజు ఉదయాన్నే గ్రామ ప్రజల సమక్షంలో డీజే సప్పుట్లతో గ్రామంలోని చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఊరేగింపు రథోత్సవ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి రాజకీయ నాయకులు, మాజీ సర్పంచ్, సరోజన హనుమంతు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షల నిర్వహణ

# నిధులను ముందుగానే విడుదల చేయాలి

– పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి సింగ్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ : 10** పిఆర్టియు తెలంగాణ ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలను సమ–ర్థవంతంగా నిర్వహించడానికి (సి.ఎస్) చీఫ్ సూపరింటెండెంట్ లకు ముందుగానే నిధులు విడుదల చేయాలి.ఒక్కొక్క కేంద్రానికి కనీసం గా 5000 రూపాయలదాక నిర్వహణ ఖర్చు అవుతున్నాయి.ఇట్టి ఖర్చులను ఆయా సి.ఎస్ లే సొంతంగా ఖర్చు పెడుతున్నారు.పాత బకాయిలు అలాగే ఉన్నాయి.వారికి గత రెండు సంవత్సరాల నుండి ఎలాంటి పైకము అందలేదు.అంతేకాక,పది పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రోజుకు కనీసం 150 రూపాయలు చెల్లించాలి.ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఇన్విజిలేటర్లు గా పనిచేస్తున్న సిబ్బందికి రోజుకు 180 రూపాయలు చెల్లిస్తున్నారు.కానీ.ఎస్ ఎస్.సి (10.వ తరగతి) పరీక్షల లో మాత్రం ఇన్విజిలేటర్లకు కేవలం 22 రూపాయలు మాత్రమే చెల్లించడం చాలా బాధాకరం. ఇది గత రెండు దశాబ్దాలుగా పెంచకపోవటం విచారకరం.కనుక ప్రభుత్వం ఇట్టి విషయమై పునరాలోచించి ఎస్.ఎస్.సి (10.వ తరగతి) ఇన్విజిలేటర్లు గా విధులు నిర్వహించే సిబ్బందికి రోజుకు కనీసం 150 రూపాయలు చొప్పున ఇవ్వాలి అదే విధంగా సి.ఎస్ లకు పరీక్షల నిర్వహణ నిమిత్తమై ముందుగానే నిధులను విడుదల చేయాలి.అదేవిధంగా గత సంవత్సరం పదవ తరగతి ప్రశ్న పత్రాల మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు టీ.ఏ,డీ.ఏలు ఇంతవరకు చెల్లించలేదు.వాటిని కూడా ప్రభుత్వం బకాయిలు లేకుండా వెంటనే చెల్లించాలని కోరుతున్నాం.

# శ్రీనివాస రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ



**యాలాల్ మార్చు 10 ప్రజా జ్యోతి** ఆర్బిఎల్ అధినేత, ఎమ్మెల్యే సోదరులు బుయ్యని శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొని ప్రముఖులు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అందులో భాగంగా ఇటీవల వికారాబాద్ జిల్లా మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పినముని శ్రీధర్ మర్యాదపూర్వకంగా శ్రీనివాసరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ.... రాడికల్ బయో ఆర్గానిక్ లిమిటెడ్ను స్థాపించడమే కాకుండా ఎంతో మందికి ఉపాధి అందించి నియోజకవర్గంలోనే ప్రముఖుల జాబితాలో శ్రీనివాసరెడ్డి చేరారన్నారు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకముద్రుని వేసుకుంటూ నేడు ముందుకు సాగుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేకతను శ్రీనివాసరెడ్డి సంపాదించుకోవడం ఆనందంగా ఉందన్నారు.వు రాబోయే కాలంలో రాజకీయపరంగా శ్రీనివాసరెడ్డిని ఒక ఉన్నతమైన పదవిలో మనం చూడబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేందర్ శేఖర్ తతలు పాల్గొన్నారు.

### ఆర్బిఎల్ అధినేత బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన

# బషీరాబాద్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి






**బషీరాబాద్ మార్చి 10 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఆదివారం రోజు ఆర్.బి.ఎల్ అధినేత బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభించిన బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజా వర్ధన్ రెడ్డి ఈ సందర్భంలోవారు మాట్లాడుతూ బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదానం యువకులు దానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదాత చేసినట్టు అవుతుందని అన్నారు, అకస్మాత్తుగా బ్లడ్ అవసరం ఉంటే ఈ శిబిరాల యువత ఇచ్చినటువంటి రక్తం ఎంతో అవసరం అవుతుందని పేర్కొన్నారు, ఈ రక్తదానం ఇచ్చినటువంటి యువతకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శంకరప్ప శ్రావణ్, శ్రీకాంత్, నరేష్, గోవర్ధన్ రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

– స్వామి వారి పల్లకి సేవలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి



**చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) మార్చి 10 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపాల్ గ్రామంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ ఓంకారేశ్వర స్వామి ఊరేగింపు కార్యక్రమం పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకుని ఊరేగింపు లో పల్లకి సేవలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో మఠం రాజశేఖర్,శివశంకర్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,వికారాబాద్ జిల్లా డీ.సీ.సీ ఉప అద్యక్షులు భీమ్ రెడ్డి,పి.ఏ.సి.ఎస్ కులకచర్ల చైర్మన్ కనకం మొగులయ్య,బ్లాక్ బి అద్యక్షులు భారత్ కుమార్,సాయి ముదిరాజ్, పుల్లప్ప, శివ దర్శన్,మ%శీ%దిపల్ గ్రామ కమిటీ అధ్యక్షులు బుచ్చయ్య మ%శీ%దిపాల్ గ్రామ పెద్దలు య–ువకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

– నిషేధిత హుక్కా సంబంధిత పదార్థాలు స్వాధీనం




**వికారాబాద్ ప్రతినిధి,మార్చి10(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలో ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి నిషేధిత హుక్కా దానికి సంబంధించిన పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ఆదేశాల మే–రకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంఛార్జి ఎస్ఐ యం ప్రశాంత్ వర్ధన్ వారి యొక్క సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు వికారాబాద్ పట్టణంలోని గవర్నమెంట్ ఆసుపత్రి పక్కన గల ఎస్ జె పాన్ విల్లా లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో ప్రభుత్వ నిషేధిత హుక్కా తో పాటు హుక్కా సంబంధిత పదార్థాలు రూ. 8950 ల విలువ గల వాటిని సీజ్ చేసి పట్టణ పోలిస్టేషన్ కు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంతవర్ధన్ తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి ని సన్మానించిన

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి



**కొత్తూరు మార్చి 10 (ప్రజా జ్యోతి)** మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైన చల్ల వంశీచంద్ రెడ్డి ని ఈ రోజు పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయానికి విచ్చేసిన మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి ఘనంగా సత్కరించారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్
# మూమెంట్ జిల్లా అధ్యక్షుడిగా పిల్లోడి లక్ష్మయ్య




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 10(ప్రజా జ్యోతి):** నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తాను అన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లక్ష్మయ్యను అభినందించారు. అదేవిధంగా రిటైర్డ్ డిజిపి దినేటి కృష్ణ ప్రసాద్, ఎన్ టి పి సి డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ లు అభినందించారు.

# కొడంగల్‌లో కేంద్ర పోలీసు బలగాల కవాతు

- పరిగి డీఎస్పి కరుణాసాగర్ రెడ్డి సీఐ శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో కేంద్ర బలగాల కవాతు
- పార్లమెంటు ఎన్నికలు ముగిసే వరకు అన్ని ఏరియాలలో గట్టి నిఘా





**కొడంగల్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి న్యూస్::** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో పరిగి డీఎస్పి కరుణాసాగర్ రెడ్డి నేతృత్వంలో ప్రధాన వీధుల గుండా కేంద్ర బలగాల కవాతు నిర్వహించారు. అనంతరం పరిగి డీఎస్పి కరుణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు కొడంగల్ పట్టణంలో వివిధ ప్రధాన కూడళ్లలో ఆదివారం కేంద్ర పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయని రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాలతో కొడంగల్ పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో పాటు ఐటీబీపీ భద్రత సిబ్బంది నిఘా పెంచామని పరిగి డీఎస్పి కరుణ సాగర్ రెడ్డి వెల్లడించారు. అలాగే ఈనెల చివరి వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఎస్సై , భరత్ రెడ్డి కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

- కేక్ తినిపించి శుభాకాంక్షలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూర్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం గౌతాపూర్ ఎంపిటిసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి( సాయి రెడ్డి ) జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు సాయి రెడ్డికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు సాయి రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా, ఎంపిటిసి పదవులు చేపట్టడం కోసం గ్రామ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని చెప్పారు. అలాగే ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడిగా కొనసాగడం కోసం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సంపూర్ణ సహకారం ఉ ందన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అభిమానులు ఉన్నారు.

## ఆర్బిఎల్ అధినేత బయ్యాని శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బషీరాబాద్ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ మార్చి 10 ప్రజా జ్యోతి** ఆర్బిఎల్ అధినేత బయ్యాని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం రోజు వారిని కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ,ఈ కార్యక్రమంలో వాల్మీకి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సానుకూల ఆలోచనపై రాజయోగ ధ్యానం సమర్థత చూపుతుంది

- వి జగదీశ్వర్ గౌడ్, బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుఖ శాంతి భవన్, రాజయోగా మెడిటేషన్ సెంటర్ నందు రాజయోగా ఓం శాంతి సంస్థ 88వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, జోన్ ఇంచార్జ్ సరోజిని, సెంటర్ ఇంచార్జ్ జ్యోతి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజయోగా మెడిటేషన్ ద్వారా సమాజ శ్రేయస్సు కోసం ఈ సంస్థ ప్రతి అడుగు ముందుకు వేస్తుందని, 2009వ సం.లో కార్పొరేటర్ గా గెలిచిన తర్వాత తిరుపతికి పాదయాత్రగా వెళ్లిన సమయంలో కర్నూల్ రాజయోగా కేంద్రంలో ఓం శాంతి సంస్థ వాళ్ళు ఇచ్చిన ఆతిధ్యాన్ని,గత 15సంవత్సరలుగా ఓం శాంతి కేంద్రంతో వారితో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తుచేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, కల్వన ఏకాంత్ గౌడ్, ముకన్న, వెంకన్న, కాలనీ జనరల్ సెక్రటరీ సూర్య రావు, వెంకటస్వామి సాగర్, దుర్గా, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలి

- జగద్గిరిగుట్ట సిఐ క్రాంతి కుమార్




**కూకట్‌పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ లో ఎన్ వై కే కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ లో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, ఆశా వర్కర్ లు, సమాజ సేవ చేస్తున్న మహిళలను సన్మానం చేసి గౌరవించుకునే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగద్గిరిగుట్ట సిఐ క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ సర్వీస్ చేసే మహిళల్ని గౌరవించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కుమార్ యాదవ్ ను అభినందించారు. మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అలాగే చదువుకునే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని పిల్లలకి సమయం ఇచ్చి పిల్లల నడవడికను గమనించి, చెడు అలవాటును దరిచేరకుండా, సన్మార్గంలో నడిచే విధంగా క్రమశిక్షణ నేర్పుతు వారి భవిష్యత్తుకి పునాది వేయాలని అన్నారు. అలాగే అడ్వకేట్ నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళా సాధించలేనిదంటు ఏమీ ఉండదని మహిళా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. చట్టసభలలో 33% మహిళలకు అవకాశాన్ని కల్పించి మహిళల గౌరవాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరింత పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలమిత్ర స్కూల్ కరస్పాండెంట్ ప్రత్యూష, సెన్సార్ బోర్డు సభ్యురాలు స్రవంతి మహిళా నాయకురాళ్లో ద్రాక్షాయిని, శ్యామల, స్రవంతి, జ్యోతి, అనూష, అనిత, మునిషా, సత్య మరియు జిహెచ్ఎంసి సిబ్బంది, ఆశ వర్కర్లు, కమలాకర్ రెడ్డి, ఆర్కే చారి, శ్రీకాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది సావిత్రిబాయి పూలే

- ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్‌పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కె పి హెచ్ బి కాలని 5 వ ఫేస్ పార్టీ కార్యాలయం వద్ద భారతదేశ మొదటి మహిళా ఉ పాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ప్రేమ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని మహిళల హక్కులు మరియు విద్య కోసం అంకితం చేసిందని, బాల్య వివాహాలు, కుల వివక్ష వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా కూడా ఆమె పోరాడారని, ఆమె సంఘ సంస్కర్త, విద్యావేత్త మరియు మానవతావాదితో పాటు సమృద్ధిగా మరాఠీ రచయిత్రి అని అన్నారు. ఈ కార్యక్రమములో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్ ,వేముల మహేష్ కలిగినిడి ,ప్రసాద్ ,అంజి సత్యసాయి, అన్నపురెడ్డి వెంకటస్వామి ,నా మన బుల్లి రాజు, ఆవుల రంగబాబు, బండారు వెంకటేష్, వెంకటేశ్వరరావు, పులగం సుబ్బు, శేఖర్, కిరణ్, తోట మురళి, సంపత్ కుమార్, సిద్ధార్థ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత

### – కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ఎంఎల్ఎన్ గార్డెన్స్ లో ఆదివారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలందరిని కార్పొరేటర్ సన్మానించి, బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటు, భార్యగా బాగోగులు చూస్తు, దాసిలా పనిచేస్తు కుటుంబ భారాన్ని మోస్తున్న మహిళలందరికీ పాదాభివందనాలు తెలియచేసారు. నేటి కాలంలోని మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు అని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయత్నాలు చేస్తున్న మానవ మృగలను కఠినంగా శిక్షించాలని అన్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు.. వారందరిని స్మరించుకుంటూ స్త్రీ మూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు

## ట్రస్మా కూకట్‌పల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** ట్రస్మా కూకట్ పల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు సూచించిన ఎన్నికల నియమావళిని పాటిస్తూ సుమారు 60 మంది సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రకటించారు. ట్రస్మా కూకట్ పల్లి మండల చైర్మన్ గా సురభి రవీందర్ రావు, సలహాదారు గుండడి అశోక్, అధ్యక్షుడు డొల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి యద నరేందర్, కోశాధికారి చింతలగారి వెంకట్ స్వామి నియమితులయ్యారు. ట్రెస్మను మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను ఎన్నుకున్న సబ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### – హాజరైన జెడ్పిటిసి దంపతులు





**కొత్తూరు మార్చి 10 (ప్రజా జ్యోతి)** కేశంపేట్ మండలంలోని కాకునూరు గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహా లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కళ్యాణోత్సవానికి స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు,రంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్,కేశంపేట మాజి సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు కోడూరి రాములు, కరుణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రమేష్, నరసింహులు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ శ్రీధర్ నరేందర్ రెడ్డి సమీర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

### – ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూకట్ పల్లి డివిజన్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అఖండ మెజార్టీ అందించిన సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మూడవసారి ఇంతటి భారీ మెజారిటీ అందించిన ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని గత 10 ఏళ్ల నుంచి ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల విషయంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకున్నామని అలాగే ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి వేసవి వచ్చిందంటే మంచినీటి కొరత రాకుండా చూసుకున్నాం, కానీ నేడు రాజకీయాలపై దృష్టి పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగేలా జరుగుతుందని పదేళ్ల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నీటి కొరత లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారని గుర్తు చేశారు. అయినా కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేను ముందు ఉంటానని దీనికి వెనుకాడే ప్రసక్తే లేదని అన్నారు. అవసరమైతే నిరాహార దీక్షకు సిద్ధమని కూడా తెలిపారు. ఇప్పటికే ప్రారంభించిన పనులు పెండింగ్లో పడిపోయాయని రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక సదు-పాయాలకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎటువంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్, మాజీ కార్పొరేటర్ వెంగళరావు, నాయకులు బొట్టు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### – 32 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఎంఆర్ సిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

### – ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు




**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ గ్రామంలో ఎం ఆర్ సి హెచ్ ఎస్ పాఠశాలలో 1991-1992 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా చేవెళ్ల మండల పరిధిలోని అంతరం గ్రామంలో ఒక ఫామ్ హౌస్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. ఒకరిని ఒకరిని ఆత్మీయ అలింగనం చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఎం చదువుతున్నారు అని ఒకరిని ఒకరిని అడిగి ఒకరు తెలుసుకున్నారు. ఇన్నేళ్ల సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయింది. ఆనాడు చేసిన చిలిపి చేష్టాలు, తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. మనమంతా ఎక్కడ ఉన్నా ప్రతి రోజు ఫోన్లో, వాట్సాప్ గ్రూపులో టచ్ లో వుండాలని నిర్ణయించుకున్నారు. మనలో ఎవరికి ఏ ఆపద వచ్చిన అందరం అండగా ఉండాలన్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండారి ఆగిరెడ్డి, దేవర శ్రీనివాస్ రెడ్డి, పగిడిమర్రి రవిబాబు, కుంచం రామకృష్ణ, కవిత, అనసూయ, రవీందర్, చంద్ర ప్రకాష్ గౌడ్, శివ కుమార్, పాటి రాఘవేందర్ రెడ్డి, సితాలే నవీన్ కుమార్, బామిని శివకుమార్, తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించిన వడ్డేపల్లి రాజేశ్వర్



**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ వాసులు ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాన్ని పునఃనిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో ఆలయనిర్మాణ నమూనాను ఆయన పరిశీలించారు. అనంతరం ఆలయ నిర్మాణ శైలి తదితర అంశాలపై చర్చించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన కపిల్ గుప్తా దంపతులను ఆయన శాలువాతో సత్కరించారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బాకీ, దత్తు, సాగర్, రాంరెడ్డి, విష్ణు, శ్రీనివాస్, రాంచందర్, లింగం, గోపాలకృష్ణ, శివ, శేషగిరి చారి, శ్రీనివాస్, రాజు చారి, విజయ భవాని, శిల్పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజు

– అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివరాత్రి జాతరకు విచ్చేసిన భక్తుల కోసం చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేవెళ్లలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే యాదయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించానని అన్నారు.వేలమంది భక్తులకు అన్నదానం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. అన్ని దానాలో అన్నదానం గొప్పదన్నారు. మాజీ ఎంపీపీ బాలరాజ్ మాట్లాడుతూ... మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి శివరాత్రి పర్వదినాన చేవెళ్లలో అన్నదన్న కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఎనదన కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగలి యాదగిరి, కవాడి తిరుపతి రెడ్డి, జంగయ్య, భూర్ల మహేష్, వెంకటేష్, బాలు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి





**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** మహా శివరాత్రి సందర్భంగా చేవెళ్లలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ... మహా శివుని కృప కటాక్షాలు ప్రజలపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం చేవెళ్లలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, బండారి ఆగి రెడ్డి, దేవర వెంకటరెడ్డి, సున్నపు వసంతం, గోనె ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వీరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బాగిరెడ్డి, పాండు మాణిక్యం,గంగి యాదయ్య, పడాల రాములు, రఘువీర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..!

– మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహా



**నందిగామ, మార్చి 10 (ప్రజాజ్యోతి):** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ అన్నారు. నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలను వివరించి బూత్ స్థాయి ఏజెంట్లు మండలంలో పాల్గొని కాంగ్రెస్ గెలుపుకి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంకాల శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

– ఛత్రినాక ఏసీపీ సిహెచ్ చంద్రశేఖర్



**హైదరాబాద్, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే ఆరోగ్యంగా ఉండడంతో పాటు మానసిక ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని పొందగలమని ఛత్రినాక ఏసీపీ సిహెచ్ చంద్రశేఖర్ అన్నారు. బ్రదర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఫూల్ బాగ్ చెమన్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో శివాజీ మహారాజ్ 394వ జయంతిని పురస్కరించుకొని బ్రదర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2024 లో బాక్స్ బాక్సింగ్ క్రీడల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు బాక్సింగ్ ఛాంపియన్షిప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం రాజ్ నారాయణ ముదిరాజ్, దుర్గాప్రసాద్, కొమ్మగళ్ళ బాలకృష్ణ, ఆర్.మధుసూదన్ రావు, జజాల రవి ముదిరాజ్, బాశెట్టి లెనిన్, ప్రతాప్ ప్రదీప్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం విజేతలకు ఏసిపి మెడల్స్ ప్రశంస పత్రాలను అందజేశారు.

## టాస్ వేశామో.. గెలుపు మనదే..

– క్రీడాకారులతో సరదాగా ఆడిన జెడ్పిటిసి సభ్యురాలు.!

– వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**కొత్తూరు మార్చి 10 (ప్రజా జ్యోతి)** మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని కాకునూరు గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును కేశంపేట మండల జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఇందులో భాగంగా క్రీడాకాలతో కలిసి టాస్ వేసి, సర్వీస్ బంతిని విసిరి ప్రారంభించి,ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా వీరేష్ కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, కాంగ్రెస్ నాయకులు కోడూరు రాములు, కరుణాకర్ రెడ్డి,భాస్కర్ గౌడ్,రమేష్, లు రవీందర్ గౌడ్, రాజేందర్రెడ్డి,ప్రకాష్ గౌడ్,శ్రీధర్,నరేందర్ రెడ్డి,సమీర్,వెంకటేష్, క్రీడాకారులు యువజన సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

– గ్రామ ఇంచార్జ్ మండల బీజేవైఎం అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ

– కందావాడ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షునిగా శేరి బాల్ రెడ్డి



**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** గ్రామాలలో బూత్ కమిటీలను బలోపేతం చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు కందవాడ గ్రామ ఇంచార్జ్ పత్తి సత్యనారాయణ అన్నారు. ఆదివారం కందవాడ గ్రామ ఇంచార్జ్ బీజేవైఎం అధ్యక్షులు పత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో కందవాడ గ్రామంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. బూత్ నంబర్ 260 అధ్యక్షునిగా శేరి బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కమ్మరి కృష్ణ చారిని, బూత్ నంబర్ 261 అధ్యక్షులుగా గిరిగల్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నెరిగే మహేష్, అలాగే 262 బూత్ అధ్యక్షుడిగా శంకర్ సింగ్ ప్రధాన కార్యదర్శిగా మాల నరేష్ కుమార్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ఇంచార్జ్ పత్తి సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో బూత్ కమిటీలు పటిష్టంగా ఉంటేనే గ్రామంలో పార్టీ అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. బూత్ కమిటీలను బలోపేతం చేసి రాబోయే చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ గారు, సీనియర్ నాయకులు శేరీ రంగా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చాకలి నవీన్, కేశ పల్లి మహేందర్ రెడ్డి, కృష్ణ, కావలి రాజు, అజయ్, మహేశ్, కార్తిక్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి భక్తుల సౌకర్యార్థం అన్నదానం

– 7 హిల్స్ గ్రూప్ సభ్యులు

**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చేవెళ్ల మండల చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దూర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి వస్తున్నారు. శివరాత్రి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేవెళ్ల గ్రామానికి చెందిన 7 హిల్స్ గ్రూప్ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాశివరాత్రి సందర్భంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 7 హిల్స్ గ్రూప్ సభ్యులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

